## విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా వెలువడుతున్న
మెదక్‌టుడే దినపత్రికలో విలేకరులుగా పనిచేయుటకు
బ్యూరో, మండలలా , జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో
ఉత్సహావంతులైన యువతి,యువకులు కావలెను.
కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి
అవకాశం ఇవ్వబడును.

RNI NO,TELTEL/2023/88524
మెదక్ టుడే
తెలుగు దినపత్రిక MEDAK TODAY

Call us now!
9494117870

RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే

MEDAK TODAY
తెలుగు దిన పత్రిక...

సోమవారం, ఆగష్టు 18 2025 | మెదక్ | పేజీలు :4 | వెల రూ.:2 | ఎడిటర్: సిహెచ్. శివకుమార్ | సంపుటి 02 | సంచిక 304

# అంతా కృష్ణమయం

## ద్వారకా ఎక్స్‌ప్రెస్ వేను జాతికి అంకితం చేసిన ప్రధాని



**న్యూఢిల్లీ:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కీలకమైన ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వే సెక్షన్, అర్బన్ ఎక్స్‌టెన్షన్ రోడ్-2 ప్రాజెక్టులను ఆదివారంనాడు మధ్యాహ్నం 1.30 గంటలకు ప్రారంభించారు. ఈ రెండు ప్రాజెక్టులను జాతికి అంకితం చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ కొత్త రోడ్ల ప్రారంభంతో గురుగ్రామ్ నుంచి ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి కేవలం 20 నిమిషాల్లో చేరుకోవచ్చు. రూ.11,000 కోట్లతో ఈ ప్రాజెక్టులను చేపట్టాను. ద్వారకా ఎక్స్‌ప్రెస్ వేను దాదాపు 7,716 కోట్లతో చేపట్టారు. ఢిల్లీ శివారు ప్రాంతాలను కలుపుతూ 76 కిలోమీటర్లు అర్బన్ ఎక్స్‌టెన్షన్ రోడ్ కారిడార్ ప్రాజెక్టుతో అనుసంధానం చేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రధానితో పాటు రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరి, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా, హర్యానా సీఎం నయాబ్ సింగ్ సైనీ తదితరులు పాల్గొన్నారు.ప్రధాని ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎక్స్‌ప్రెస్‌వే పేరు ద్వారక అని, ఈ ఈవెంట్ జరుగుతున్నది రోహిణిలోనని, తాను కూడా ద్వారకాధీష్ గడ్డకు చెందిన వాడినని, అంతా కృష్ణమయంగానే కనిపిస్తోందని అన్నారు. ఆగస్టు మాసం ఫ్రీడం, రివల్యూషన్ రంగులతో కలర్‌ఫుల్‌గా ఉందన్నారు. ఈరోజు ఢిల్లీలో అభివృద్ధి రివల్యూషన్ కనిపిస్తోందన్నారు. కొద్దిసేపటి క్రితమే ఢిల్లీకి ద్వారకా ఎక్స్‌ప్రెస్ వే, అర్బన్ ఎక్స్‌టెన్షన్ రోడ్డు అనుసంధానమయ్యాయని చెప్పారు. ఢిల్లీ ఎన్‌సీఆర్, గురుగావ్ మొత్తానికి ఈ అనుసంధానం ఎంతగానే ఉపయోగపడుతుందన్నారు. ఆగస్టు 15న ఎర్రకోట నుంచి దేశ ఆర్థికవ్యవస్థ, స్వయం సమృద్ధి, దేశ ఆత్మస్థైరంపై తాను ఎంతో భరోసా వ్యక్తం చేశానని, యావత్ ప్రపంచం ఇండియా వైపు చూసినప్పుడు వారి మొదటి చూపు ఢిల్లీపై పడుతుందని అన్నారు. అందువల్ల ఢిల్లీని మనం అభివృద్ధి మోడల్‌గా తీర్చిదిద్దాలని, అందరూ ముక్తకంఠంతో 'ఇది అభివృద్ధి భారతదేశ రాజధాని' అని నినదించాలని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేఖాగుప్తా నాయకత్వంలో ఢిల్లీలోని బీజేపీ ప్రభుత్వం యుమునా నదీ జలాల ప్రక్షాళనకు నిరంతరం కృషి చేస్తోందని ప్రధాని చెప్పారు. ఇప్పటికి 16 లక్షల మెట్రిక్ టన్నుల పూడిక తొలగించారని, స్వల్ప వ్యవధిలోనే 650 ఎలక్ట్రిక్ బస్సులు ఢిల్లీలో ప్రారంభించారని, భవిష్యత్తులో ఎలక్ట్రిక్ బస్సులు 2,000కు చేరుతాయన్నారు. గ్రీన్ ఢిల్లీ-క్లీన్ ఢిల్లీ సంకల్పానికి ఈ చర్యలు ఎంతో దోహదం చేస్తాయనన్నారు. చాలా ఏళ్ల తర్వాత ఢిల్లీలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, గత ప్రభుత్వాలు ఏవిధంగా ఢిల్లీని ఎంతగా ధ్వంసం చేసి, వెనుకబాటుకు తీసుకువెళ్లాయో అంతా చూశామని అన్నారు. దశాబ్దాలుగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల నుంచి ఢిల్లీ సిటీని బయటకు తీసుకువచ్చేందుకు ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం అంకుంఠిత దీక్షతో పనిచేస్తుందనే నమ్మకం తనకు ఉందని ప్రధాని అన్నారు.


## విశాఖలో తెలంగాణ డిప్యూటీ సీఎం

## భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు



**విశాఖ, ఆగస్టు 17 :** ఏపీకి వెళ్లిన తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విశాఖపట్నలో కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ తెచ్చు కున్నదే నదీ జలాల కోసం, బీడు భూములను సాగులోకి తెచ్చుకోవడం కోసమని చెప్పిన భట్టి విక్రమార్క.. వరద జలాలపై ఇరు రాష్ట్రాల వాటా తేలిన తర్వాత కొత్త ప్రాజెక్టులు నిర్మించు కుంటే న్యాయబద్ధంగా ఉంటుందన్నారు. 'మా అవసరాలు తీరకుండా దిగువ ప్రాజెక్టులు నిర్మిస్తే.. ఆ తర్వాత కేటాయింపుల సమస్యలు ఎక్కువవుతాయి' అని భట్టి అన్నారు.నీటి వాటాలను తేల్చాల్సిన బాధ్యత కేంద్రానిది అని చెప్పిన భట్టి.. రాజకీయ ప్రయోజనాల కంటే రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యమని చెప్పారు. ఇందిరాసాగర్, రాజీవ్ సాగర్, దేవాదులు వంటి గోదావరిపై మేం చేపట్టిన ప్రాజెక్టులు పూర్తి కాలేదని.. మా ప్రాజెక్టుల నిర్మాణం తర్వాత వాటాలు తేల్చి మిగిలిన వాటిని సమృద్ధిగా వాడుకోవచ్చని ఆయన అన్నారు.తెలంగాణ కాంగ్రెస్‌లో విభేదాల గురించి అడిగిన ప్రశ్నకు సమాధానంగా భట్టి.. తెలంగాణ కాంగ్రెస్‌లో అసమ్మతి లేదని వ్యాఖ్యానించారు. పార్టీ బలంగా ఉండాలని రాజగోపాల్‌రెడ్డి కూడా కోరుతున్నారని భట్టి చెప్పుకొచ్చారు. భవిష్యత్‌లో ఏపీలో కూడా కాంగ్రెస్ బలపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. చంద్రబాబు, రేవంత్, రాహుల్ గురించి వైఎస్ జగన్ హాట్ లైన్ వ్యాఖ్యలపై స్పందించిన భట్టి.. అవి వ్యక్తిగతమైన రాజకీయ ఆరోపణలు అని చెప్పుకొచ్చారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా పార్టీ విశాలమైన ప్రయోజనాలతో ఉంటాయి తప్పసంకుచితమైనమనస్తత్వంతోఉండవన్నారు.

## మోదీ చాలా ప్రమాదకారి గద్దె దింపాలి: ఖర్గే



**సాసారాం:** స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా శుక్రవారంనాడు ఎర్రకోట నుంచి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేసిన ప్రసంగంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రశంసించడంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే మండిపడ్డారు. ప్రధాన మంత్రి 'చాలా ప్రమాదకర వ్యక్తి' అని, ఆయనను అధికారం నుంచి తొలగించాలని అన్నారు. బీహార్‌లోని సాసారాంలో ఆదివారంనాడు జరిగిన విపక్ష ర్యాలీలో ఖర్గే మాట్లాడుతూ, బీజేపీని అధికారం నుంచి తొలగించేంత వరకూ ప్రజల ఓట్లు, హక్కులు, స్వేచ్ఛకు, చివరకు రాజ్యాంగానికి కూడా భద్రత లేదని అన్నారు.దేశ స్వాతంత్ర్యానికి ఆర్‌ఎస్ఎస్ వ్యతిరేకమని, అలాంటి వ్యక్తులను ప్రధానమంత్రి ఎర్రకోట నుంచి పొగడటం ఏమిటని ఖర్గే ప్రశ్నించారు. 'మీ వాళ్లెవరూ జైలుకు (స్వాతంత్ర్య పోరాటంలో) వెళ్లలేదు. ఉద్యోగాలు కావాలంటూ మీవాళ్లు బ్రిటిష్ వారికి దరఖాస్తులు చేసుకున్నారు. మేము వాళ్లతోనే ఉంటామని కూడా తెగేసి చెప్పారు. అలాంటి వ్యక్తుల పేర్లను ఎర్రకోట నుంచి ప్రధాని ప్రస్తావించడమంటే దేశ స్వాతంత్ర్య కోసం ప్రాణత్యాగాలు చేసిన వారి ఆత్మలకు మీరెలాంటి సమాధానమిస్తారు' ప్రధానమంత్రి అని ఖర్గే నిలదీసారు. ఆ కారణంగానే ఆయన (మోదీ) చాలా ప్రమాదకరమైన వ్యక్తని తాను చెప్పగలనని అన్నారు.ప్రధాని మోదీని గద్దె దింపేంత వరకూ, బీజేపీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వాన్ని తొలగించేంత వరకూ రాజ్యాం గానికి, ప్రజల హక్కులకు ముప్పు ఉంటుందని ఖర్గే అన్నారు. ప్రజల ఓట్లు, యువత ఉద్యోగాలు, రైతుల నుంచి ఎంఎస్‌పీని మోదీ దోచుకుంటున్నారని విమర్శించారు. సాసారాం: స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా శుక్రవారం నాడు ఎర్రకోట నుంచి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన ప్రసంగంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ప్రశంసించడంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే మండిపడ్డారు. ప్రధాన మంత్రి 'చాలా ప్రమాదకర వ్యక్తి' అని, ఆయనను అధికారం నుంచి తొలగించాలని అన్నారు. బీహార్‌లోని సాసారాంలో ఆదివారంనాడు జరిగిన విపక్ష ర్యాలీలో ఖర్గే మాట్లాడుతూ, బీజేపీని అధికారం నుంచి తొలగించేంత వరకూ ప్రజల ఓట్లు, హక్కులు,

### యమునా నదికి భారీ వరద

## ఢిల్లీలో డేంజర్ బెల్స్



**ఢిల్లీ :** దేశవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలు నగర ప్రజానీకాన్ని ఇబ్బందులకు గురి చేస్తు న్నాయి. ఇప్పటికే హైదరాబాద్, ముంబైలో చినుకు పడితే చాలు వాహనదారులు, లోతట్టు కాలనీ వాసులు నరకయాతన అనుభవిస్తు న్నారు. తాజాగా ఢిల్లీ కూడా వరద ముప్పును ఎదుర్కొంటోంది. యమునా నది మరో రెండు రోజుల్లో ఉగ్రరూపం దాల్చనుండడమే అందుకు కారణం. అప్రమత్తమైన ఢిల్లీ ప్రభుత్వం ప్రజలకు ఆదివారం ముందస్తు హెచ్చరికలు జారీ చేసింది.

# పేదల ఓటు

## అధికారాన్ని వారికి దూరం కానివ్వం : రాహుల్‌గాంధీ




**న్యూఢిల్లీ:** ఎన్నికల సంఘాన్ని లక్ష్యంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతన ఆరోపణలను తీవ్రం చేశారు. ఓట్ల విషయంలో బీజేపీతో కలిసి ఈసీ అవకతవకలకు పాల్పడుతున్నట్లు యావత్ దేశానికి తెలిసిందన్నారు. బీహార్ లోని ససారం నగరంలో 'ఓటర్ అధికార్ యాత్ర' ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఓటర్ల జాబితా 'ప్రత్యేక సమగ్ర సవరణ' పేరిట బీహార్‌లో ఓట్ల తొలగింపు, చేర్పుల లాంటి కుట్రలకు తెరలేపారని ఆరోపించారు 'ఇండియా' కూటమి దీనికి అనుమతించబోదని, పేదల ఓటు అధికారాన్ని వారి నుంచి దూరం కానివ్వబోదని అన్నారు. దేశవ్యాప్తంగా లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్లు చోరీకి గురవుతున్నాయని ఆరోపించారు. మహారాష్ట్రలో లోక్‌సభ ఎన్నికల్లో 'ఇండియా' కూటమి సత్తా చాటిందని, అసెంబ్లీ ఎన్నికల్లోనూ తమదే విజయమనే అంచనాలు వెలువడ్డాయని, కానీ నాలుగు నెలల్లోనే కోటి మంది ఓటర్లు వచ్చి చేరడంతో బీజేపీ కూటమి గెలిచిందని వెల్లడించారు.ఎక్కడైతే ఓట్లు పెరిగాయో అక్కడ కాషాయ పార్టీ గెలిచిందని రాహుల్‌గాంధీ చెప్పారు. ఈసీ ఏం చేస్తోందో ఇప్పుడు అందరికీ తెలిసిందని అన్నారు. ఓట్ల చోరీ ఆరోపణలపై ఎన్నికల సంఘం తన నుంచి అఫిడవిట్ కోరిందని, బీజేపీ నేతలూ అదేవిధమైన వాదనలు చేస్తే ఆ ప్రస్తావనే తీసుకురాలేదని తెలిపారు. బీజేపీ, ఆరెస్సెస్‌లు రాజ్యాంగాన్ని దెబ్బతీసేందుకు యత్నిస్తున్నాయని రాహుల్‌గాంధీ ఆరోపించారు.

## ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్



**న్యూఢిల్లీ:** ఎన్డీయే రాష్ట్రపతి అభ్యర్థి ఎవరనే ఉత్కంఠ వీడింది. మహారాష్ట్ర గవర్నర్ చంద్రాపురం పొన్నుస్వామి రాధాకృష్ణన్‌ను ఉపరాష్ట్రపతి పదవికి తమ అభ్యర్థిగా నేషనల్ డెమోక్రటిక్ అలయెన్స్ ప్రకటించింది. జగ్దీప్ ధన్‌ఖడ్ రాజీనామా చేయడంతో ఉప రాష్ట్రపతి ఎన్నిక అనివార్యమైంది. ఉప రాష్ట్రపతి ఎన్నిక సెప్టెంబర్ 9న జరగాల్సి ఉండగా, ఆగస్టు 22వ తేదీతో నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగుస్తుంది.సీపీ రాధాకృష్ణన్ ప్రస్తుతం మహారాష్ట్ర గవర్నర్‌గా ఉన్నారు. గతంలో కోయంబత్తూరు ఎంపీగా పనిచేశారు. జార?ండ్, తెలంగాణ గవర్నర్‌గా కూడా సేవలందించారు. 1957 మే 4న రాధాకృష్ణన్ జన్మించారు. తమిళనాడులోని కోయంబత్తూరు లోక్‌సభ స్థానం నుంచి రెండుసార్లు బీజేపీ ఎంపీగా ఎన్నికయ్యారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా కూడా పనిచేశారు. తమిళనాడులో బీజేపీ బలోపేతానికి విశేష కృషి చేశారు. సమావేశానంతరం సీపీ రాధాకృష్ణన్ నామినేషన్‌ను జేపీ నడ్డా ప్రకటించారు. ఎన్డీయే అభ్యర్థికి విపక్షాలు సైతం తమ మద్దతు తెలుపుతాయన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## ఏపీ, తెలంగాణ మధ్య జల వివాదాల



**హైదరాబాద్:** ఆంధ్రప్రదేశ్, తెలంగాణల మధ్య జల వివాదాల పరిష్కారం విషయంలో కేంద్రం స్పందించింది. వివాదం పరిష్కారం కోసం కమిటీ ఏర్పాటును ఆంధ్రప్రదేశ్ ఇప్పటికే ప్రతిపాదించింది. తాజా గా, కమిటీలో సభ్యుల పేర్లను ప్రతిపాదించాలని ఇరు రాష్ట్రాలను కేంద్ర ప్రభుత్వం కోరింది. దీంతో గోదావరిపై తెలంగాణ చేపట్టిన, నిర్మా ణంలో ఉన్న, ప్రతిపాదిత ప్రాజెక్టులపై రాష్ట్ర జలవనరుల శాఖ సమాచారం క్రోడీకరించింది. గత నెల ఢిల్లీలో ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల మధ్య జరిగిన సమావేశంలోనే ఏపీ, తెలంగాణ మధ్య పరస్పర సహకారాన్ని సీఎం చంద్రబాబు నాయుడు ప్రతిపాదించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ నిర్మించే ప్రాజెక్టులతో తెలంగాణకు ఎటువంటి నష్టం జరగదనే అంశాన్ని ప్రజలకు వివరించాలని అధికారులకు ఆయన సూచిస్తున్నారు. ఉమ్మడి రాష్ట్రం విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గోదావరిపై ఒక్క ప్రాజెక్ట్‌ను కూడా పూర్తి చేయలేదు. ఇప్పటికీ పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం కొనసాగుతోంది. అలాగే, ముందు చేపట్టిన చింతల పూడి ఎత్తిపోతల పథకం పను లు కూడా అంతంతమాత్రంగానే జరుగుతు న్నాయి .దీనికి అనుమతులూ సాధించలేదు.

### రాహుల్‌కు ఈసీ అల్టిమేటం

## ఏడురోజులు గడువు




**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ 'ఓట్ చోరీ' ఆరోపణలపై భారత ఎన్నికల సంఘం సూటిగా స్పందించింది. ఏడు రోజుల్లోగా అఫిడవిట్ సమర్పించాలని, లేదంటే క్షమాపణ చెప్పాలని ఆయనకు అల్టిమేటం ఇచ్చింది. ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తే ఆ ఆరోపణల్లో నిజం లేనట్టేనని పేర్కొంది.న్యూఢిల్లీలోని ఆదివారం నాడు నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ మాట్లాడుతూ, ఎన్నికల కమిషన్‌పై ఆరోపణలు నిరాధారమని అన్నారు. 'మీ ఆరోపణలపై అఫిడవిట్ సమర్పించాలి. లేదా దేశానికి క్షమాపణ చెప్పాలి. మూడో ఆప్షన్ లేదు. ఏడు రోజుల్లోగా అఫిడవిట్ మాకు అందకుంటే దాని అర్థం ఆ ఆరోపణల్లో నిజం లేనట్టే' అని ఆయన అన్నారు. డబుల్ ఓటింగ్, ఓట్ చోరీ ఆరోపణలు పూర్తిగా నిరాధారమని, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)ను విజయవంతం చేసేందుకు ఈ ప్రక్రియలో పాల్గొంటున్న ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉన్నారని చెప్పారు. ఎన్నికల కమిషన్ నిర్భీతిగా, ఎలాంటి వివక్షకు తావులేకుండా అన్ని వర్గాల ప్రజల పక్షాన నిలుస్తుందని తెలిపారు. డబుల్ ఓటింగ్‌పై కొందరి ఆరోపణలను ప్రస్తావిస్తూ, సాక్ష్యాలు లేకుండా ఆరోపణలు సరికాదని, ఇలాంటి ఆరోపణలకు దేశంలోని ఓటర్లు కానీ, ఎన్నికల కమిషన్ కానీ భయపడే ప్రసక్తే లేదన్నారు

# మరో 15 రోజులే ఉన్నాయి


## మా తలుపులు తెరిచే ఉంటాయి: సీఈసీ




**న్యూఢిల్లీ:** బిహార్ ముసాయిదా ఎన్నికల జాబితాలో సవరణలకు మరో 15 రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయని ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమాం అన్నారు. అన్ని పార్టీలకు సమానంగా ఈసీ తలుపులు తెరిచి ఉన్నాయని చెప్పారు. బీహార్ ఎస్ఐఆర్ కింద ముసాయిదా ఎన్నికల జాబితాపై ఏ రాజకీయ పార్టీకి ఎలాంటి అనుమానులు ఉన్నా తమను సంప్రదించవచ్చని ఆయన పిలుపునిచ్చారు. ఎన్నికలకు సబంధించిన వివిధ అంశాలపై ఆదివారం మధ్యాహ్నం ప్రెస్ కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు.ఇటీవల జరిగిన ఎన్నికల్లో సీసీటీవీ ఫుటేజ్‌ను షేర్ చేయకపోవడానికి ఓటర్ల ప్రైవేసీని కాపాడాలన్నదే కారణమని సీఈసీ చెప్పారు. సీసీటీవీ ఫుటేజ్‌ను ఎన్నికల కమిషన్ షేర్ చేయకపోవడంపై రాహుల్ గాంధీ సారథ్యంలోని పలు విపక్ష పార్టీలు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేశాయి. అవకతవకలు చోటుచేసుకోవడమే దానికి కారణమని తప్పుపట్టాయి. దీనిపై సీఈసీ మాట్లాడుతూ, మెషీన్-రిడబుల్ ఎలక్టోరల్ రోల్స్‌కు సంబంధించి సుప్రీంకోర్టు 2019లో చాలా స్పష్టంగా చెప్పిందని, ఇందువల్ల ఓటర్ల ప్రైవసీకి భంగం కలుగుతుందని అత్యున్నత న్యాయస్థానం పేర్కొందని తెలిపారు. గత కొద్దిరోజులుగా పలువురు ఓటర్ల ఫోటోలు వాడుకుంటూ వాటిని మీడియాకు ఫార్వార్డ్ చేస్తుండటం చూస్తున్నామని, అలాంటప్పుడు మన తల్లులు, ఆడకూతుళ్ల ఫోటోలతో కూడిన సీసీటీవీ ఫుటేజ్‌ను కమిషన్ షేర్ చేయాలా? అని సీఈసీ ప్రశ్నించారు.బెంగాల్, ఇతర రాష్ట్రాల్లో ఎస్ఐఆర్‌పై.పశ్చిమబెంగాల్, ఇతర రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ ఎప్పుడు నిర్వహించాలనేది ఎన్నికల సంఘం నిర్ణయిస్తుందని, తగిన సమయంలో నిర్ణయాన్ని ప్రకటిస్తామని సీఈసీ తెలిపారు. ఎన్నికల ముందు ఎన్నికల జాబితాను సవరించడం ఎన్నికల కమిషన్ పని అని ఒక ప్రశ్నకు సమాధానంగా జ్ఞానేష్ కుమార్ తెలిపారు.

# రేవంత్ ఫ్యూచర్

## సిటీకి ఫ్యూచర్ లేదు : కేటీఆర్



**హైదరాబాద్:** నగరంలోని ఫార్మాసిటీ భూములలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలన్న సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్ష నెరవేరదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఫార్మాసిటీ భూముల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై మండిపడ్డారు. ఈ మేరకు ఆయన ఆదివారం) మీడియాతో మాట్లాడారు..సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన ఫ్యూచర్ సిటీకి భవిష్యత్తు లేదని కేటీఆర్ విమర్శించారు. రేవంత్ తన అవివేకంతో.. గత కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన ఫార్మాసిటీ ప్రాజెక్టును రద్దు చేశారని మండిపడ్డారు. దాని స్థానంలో అవాస్తవ ప్రాజెక్ట్ అయిన ఫ్యూచర్ సిటీని ప్రవేశపెట్టారని ఆయన ధ్వజమెత్తారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం, ఒక నిర్దిష్ట ప్రజా ప్రయోజనం కోసం సేకరించిన భూమిని ఇతరుల ప్రయోజనం కోసం రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులకు మళ్లించడం సాధ్యం కాదని ఆయన స్పష్టం చేశారు.గత ప్రభుత్వ హయాంలో 56 గ్రామాల పరిధిలో హైదరాబాద్ ఫార్మాసిటీ కోసం 20వేల ఎకరాలతో ప్రతిపాదనలను తయారుచేశామని కేటీఆర్ తెలిపారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి రైతులు ముందుకు వచ్చి తమ భూములను ఫార్మాసిటీ కోసం ఇచ్చారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలను మోసం చేసే ఏ ప్రయత్నాన్నైనా బీఆర్ఎస్ తరఫున అడ్డుకుంటామని కేటీఆర్ హెచ్చరించారు.

## హరీశ్ రావు సోయి లేకుండా మాట్లాడుతున్నారు : ఆది శ్రీనివాస్



**హైదరాబాద్:** కాళేశ్వరం ప్రాజెక్టుపైన మాజీ మంత్రి హరీశ్ రావు సోయి లేకుండా మాట్లాడుతున్నారని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విమర్శించారు. కాళేశ్వరాన్ని కూలేశ్వరం చేసింది మీరు కాదా..? అని ఆయన ప్రశ్నించారు. ఆనాడే తమ్మిడిహట్టి దగ్గర బ్యారేజ్ కట్టి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు కదా.. అని నిలదీశారు. ఆయన (ఆదివారం) మీడియాతో మాట్లాడారు.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే మేడిగడ్డ కూలిందని హరీష్ రావుకు గుర్తు లేదా అని ప్రశ్నించారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ మేడిగడ్డలో నీళ్లు నిల్వ చేయవద్దని చెప్పిందని పేర్కొన్నారు.కాళేశ్వరం కట్టింది మీ హయాంలోనే.. కూలింది కూడా మీ హయాంలోనే అని ఆది శ్రీనివాస్ ఎద్దేవా చేశారు.మీ అవినీతి అక్రమాల వల్లనే కాళేశ వ్వరం కూలిందని ఆరోపించారు. కాళేశ్వరం తెలంగాణకు గుది బండలా మారిందన్నారు. మేడిగడ్డలో నీళు నిల్వచేసి ఆ బ్యారేజ్ కొట్టు కుపోయి తమ ప్రభుత్వానికి చెడ్డ పేరు రావాల ని హరీష్ రావు మాట్లాడుతున్నాడని తాము అన్ని ప్రాజెక్ట్‌లు నింపుతాం.. రైతులకు నీళ్లు ఇస్తామని ధీమా వ్యక్తం చేశారు. బురద రాజకీయాలు మానుకోవాలని ఆయన హితవు పలికారు.

# వడియారం శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి కళ్యాణోత్సవం తిరుమల బ్రదర్స్ ఆధ్వర్యంలో





రెండు లక్షల రూపాయల బంగారు ఆభరణాలు బహుకరణ

చేగుంట ఆగస్టు 17 మెదక్ టుడే న్యూస్

చేగుంట మండలం వడియారం గ్రామంలో శ్రావణ మాస చివరి ఆదివారం సందర్భంగా శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి కళ్యాణం శివ నూరు వెంకటేశ్వర శర్మ పంతులు తిరుమల బ్రదర్స్ అయినా తిరుమల చారి విష్ణు చారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అమ్మవారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. వేదమంత్రాలతో అమ్మవారి కళ్యాణం నిర్వహించడం జరిగినది. పంతులు వెంకటేశ్వర శర్మ మాట్లాడుతూ తిరుమల బ్రదర్స్ కుటుంబ సభ్యులు ఆ తల్లి దయతో మంచిగా ఉండాలన్నారు. వారు అమ్మవారికి రెండు లక్షల రూపాయల విలువగల ఆభరణాలు చేయించినారు పూజలో అమ్మవారికి అలంకరించి పూజలో పాల్గొనడం జరిగింది. అమ్మవారి దయతో పాడిపంట సుభిక్షంగా ఉండాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమల బ్రదర్స్ తిరుమల చారి శైలజ,విష్ణుచారి నీరజ,వారి కుటుంబ సభ్యులు, గీతా కార్మికుడు అంకన్న గారి వెంకట గౌడ్,తీగల భూమా గౌడ్,వడ్డేపల్లి స్వామి,డాక్టర్ స్వామి, దప్పు కాశి,దప్పు వెంకటి,గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

# శ్రీ కృష్ణవేణి పాఠశాల విద్యార్థినికి రాష్ట్ర స్థాయి ఉత్తమ వ్యాసరచన అవార్డు



# లయన్స్ క్లబ్ ఆఫ్ చేగుంట

**- లయన్ లింగమూర్తి కి రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపన్యాస అవార్డు ప్రధానోత్సవం**




చేగుంట ఆగస్టు 17 మెదక్ టుడే న్యూస్ లయన్స్ క్లబ్ ఆఫ్ చేగుంట డి.స్ లింగమూర్తి ఈ రోజు జరిగిన డిస్ట్రిక్ట్ ఇన్స్టలేషన్ కొంపల్లి కె వి ఆర్ కన్వెన్షన్ హాల్ లో జరిగిన కార్యక్రమంలో 320 డి స్వాతంత్ర దినోత్సవం (జననీ జన్మ భూమిశ్చ ) లో భాగంగా ఉపన్యాస పోటీలో అవార్డ్ అందుకోవడం జరిగింది. ఈ అవార్డు ను ఇంటర్నేషనల్ పాస్ట్ డైరెక్టర్ పీఎంజేఫ్ జి.బాబు రావ్,320డి గవర్నర్ అమర్నాథ్ రావు చేతుల మీదుగా లయన్ లింగమూర్తి అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ శంభుని శ్రీనివాస్,సెక్రటరీ పులబోయిన నాగరాజు, ట్రెజరర్ కొంద్రు నాగేశ్వర, జోన్ చైర్ పర్సన్ ఆకుల సుఖేందర్,డి. సి,. సి. హెచ్ నర్సింలు, పాస్ట్ ప్రెసిడెంట్లు స్వర్గం సిద్ధిరాములు, దాసోజు వీరబ్రహ్మం, సభ్యులు న్యాలపల్లి సతీష్,పాల్గొన్నారు.




చేగుంట ఆగస్టు 17 మెదక్ టుడే న్యూస్ ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ 320 డి రాష్ట్ర స్థాయి లో వ్యాసరచన పోటీలలో శ్రీ కృష్ణవేణి పాఠశాలలో 8 వ తరగతి చదువుచున్న విద్యార్థిని ధ్యావ హన్స్విత ఉత్తమ ప్రతిభ కనభరిచి రాష్ట్ర స్థాయి బెస్ట్ వ్యాసరచన అవార్డు ఈ రోజు కొంపల్లి కే వీ ర్ కన్వెన్షన్ హాల్ లో జరిగిన డిస్ట్రిక్ట్ కాబినెట్ ప్రమాణ స్వీకార మహోత్సవం లో పాస్ట్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ముఖ్య అతిధి డి ర్ లయన్ బాబురావు మరియు డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ అమర్నాథ్ రావు చేతుల మీదుగా అవార్డు స్వీకరించడం జరిగింది. రాష్ట్ర స్థాయిలో మా పాఠశాల విద్యార్థిని ఇంత గొప్ప రాష్ట్ర అవార్డు అందుకోవడం ఎంతో సంతోషం మరియు గర్వంగా ఉందని ప్రిన్సిపాల్ రామక్రిష్ణన్, డైరెక్టర్స్ నాగరాజు మరియు రేణుక లింగమూర్తి తెలిపారు

# మెదక్ జిల్లాలో ఘనంగా శేరి సుభాష్ రెడ్డి జన్మదిన వేడుకలు





**-పలుచోట్ల కేక్ కటింగ్, ఆలయాల్లో అర్చనలు,మాత శిశు సంరక్షణ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ మరియు అన్నదాన కార్యక్రమాలు. అభిమానులు**

మెదక్ ఆగస్టు 17 టుడే న్యూస్ ప్రతినిధి

మెదక్ నియోజకవర్గంలోని పలు మండలాలలో మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ శ్రేణుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం మాజీ ఎమ్మెల్సీ గారీ జన్మదినోత్సవం సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, పట్టణ..పార్టీకన్వీనర్.మామిళ్ల .ఆంజనేయులు,ఆధ్వర్యంలో మాజీ మాజీ కౌన్సిలర్లు నాయకులు కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి మాజీ మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం నాయకులు కేకు ఒకరికొకరు తినిపించుకున్నారు.హవెలిఘనపూర్ మండల కేంద్రంలో అట్టహాసంగా బిఆర్ఎస్ శ్రేణుల కార్యకర్తలు అందరూ కలిసి పెద్ద ఎత్తున జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది.మెదక్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో బాధితులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేయడం జరిగింది. అనంతరం బిఆర్ఎస్ యువ నాయకుల ఆధ్వర్యం లో అన్నదాన కార్యక్రమన్నీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జన హృదయ నేత,అందరి ఆత్మీయ నాయకులు,మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలు ఉండాలని ఆ భగవంతుని కోరారు.రాబోయే కాలంలో గౌరవ కేసీఆర్ గారి నాయకత్వంలో అనేక కార్యక్రమాలు చేపట్టి ముందుకు వెళ్తాం అన్నారు.రాబోయే రోజులలో శేరి సుభాష్ రెడ్డి మరిన్ని పదవులు చేపట్టాలని బిఆర్ఎస్ కార్యకర్తలు అన్నారు.మెదక్ జిల్లా ప్రజల తరఫున పార్టీ తరపున శేరి సుభాష్ రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు..తెలియజేస్తున్నాం. మెదక్ జిల్లాలో వివిధ కార్యక్రమం లో మాజీ సర్పంచులు మైపాల్ రెడ్డి,కిషన్ నాయక్,యామిరెడ్డి,చిన్న గౌడ్ శ్రీను నాయక్, రంజా నాయక్, రమేష్ నాయక్,సాయ గౌడ్,శ్రీహరి,శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ లు సిద్దిరెడ్డి,బిక్షపతి రెడ్డి, ప్యాక్స్ చైర్మన్ శ్రీహరి, మాజీ ఉపసర్పంచ్లు అశోక్ శేఖర్ రెడ్డి,కో ఆప్షన్ మెంబర్, రాజిరెడ్డి,నరేందర్ రెడ్డి,ఖలీద్,మ్యకల నాగేశ్వర్, కొంద్రపల్లి వేణు గోపాల్,యువ నాయకులు కాసాపురం కిరణ్,నిజ్జని వినయ్,మహేష్ యాదవ్,సుడా ప్రసాద్,మిట్టపల్లి మధు,లడ్డు నాయక్,చంద్ర కాంత్,నవీన్ నరసింహ,శ్రీకాంత్,ప్రవీణ్, రాజు,స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మ హత్యను అడ్డుకున్న క్యూఆర్టి పోలీసులు.

మెదక్ జిల్లా కొల్చారం మండలం ఆగస్టు 17 మెదక్ టుడే న్యూస్

**క్యూఆర్టి సిబ్బందిని అభినంధించిన జిల్లా ఎస్పీ . డి. వి. శ్రీనివాస రావు** ఆదివారం రోజు అనగా క్యూఆర్టి ఫస్ట్ పార్టీ ఏడుపాయలో మంజీరా నది ఉధృతంగా పారుతున్న దాని బందోబస్తు డ్యూటీలో ఉన్న క్యూఆర్టి 1స్ట్ పార్టీ సెకండ్ బ్రిడ్జి వద్ద కురువ గడ్డ వద్ద ఒక వ్యక్తి కుటంబ కలహాలతో జీవితం మీద విరక్తి చెంది ఆత్మహత్యకు యత్నించి బ్రిడ్జి పై నుండి మంజీరా నదిలో దూకే సమయంలో అక్కడే విధులు నిర్వర్తిస్తున్న క్యూఆర్టి 1స్ట్ పార్టీ సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించి అతని





ప్రాణాలు కాపాడడం జరిగింది. ఆ వ్యక్తి యొక్క వివరాలు మంగలి వెంకటేశం వయస్సు 45 తండ్రి పేరు సుధాకర్ విలేజ్ ఎనుగండ్ల విలేజ్ కుల్చారం మండలం మెదక్ డిస్ట్రిక్ట్ కుటుంబ కలహాల వల్ల ఆత్మహత్యకు యత్నించాడు. ఆ యొక్క వ్యక్తిని క్యూఆర్టి 1స్ట్ పార్టీ సిబ్బంది కాపాడి వారి కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగింది సాయిలుఅశోక్ భాను ప్రసాద్ పరమేశ్వర్ వికాస్ భాస్కర్ మనోజ్ప్రశాంత్ సురేష్ నవీన్

# తీజ్ పండుగ వేడుకల్లో పాల్గొన్న మెదక్ మాజీ ఎమ్మెల్యే యం. పద్మదేవేందర్ రెడ్డి.





మెదక్ ఆగస్టు 17 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి

వెబ్సైట్ నందు పూర్తి వివరాలను నమోదు చేయాలి.

మండపం వద్ద వాలంటీర్లు కమిటీ సభ్యులు 24 గంటలు ఉండే విధంగా చూసుకోవాలి. గణపతి నవరాత్రి ఉత్సవాలకు అధిక శబ్దం చేసే డీజేలకు అనుమతి లేదు. రానున్న వినాయక చవితికి మొదలే వివరాల నమోదు ప్రక్రియ పూర్తి అయ్యేలా చూడాలి. మెదక్ జిల్లా నందు రానున్న గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి జిల్లా పోలీసు యంత్రాంగం పూర్తి సంసిద్ధమై ఉందని జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ, జిల్లావ్యాప్తంగా గణపతి నవరాత్రులు నిర్వహిస్తున్న గణేష్ మండప నిర్వాహకులు, సభ్యులు, కమిటీ సభ్యులు, పోలీస్ శాఖ వారు రూపొందించిన గణేష్ మండప నిర్వహణకు సంబంధించిన ఆన్లైన్ వెబ్సైట్ లో వివరాలను నమోదు చేసుకోవాలని తెలియజేశారు. ఈ వెబ్సైట్ నందు వినాయక మండప వివరాలు, వినాయక చవితి మొదలు, నిమజ్జన తేదీ, సమయం, ప్రయాణించే దారి, మండప ప్రదేశం, ప్రదేశం ఓనర్ వివరాలు, గణపతి విగ్రహ ఎత్తు, మండపం యొక్క ఎత్తు, సంబంధిత పోలీస్ స్టేషన్, నిమర్జనం ప్రదేశం, మండపము కు సంబంధించిన సమాచారం, గణపతి తీసుకువెళ్లే వాహన వివరాలు డ్రైవర్ మరియు యజమాని వివరాలు పొందుపరచాలని సూచించారు. అదేవిధంగా మండప నిర్వహకులు, గణపతి కమిటీ సభ్యులు, వాలంటీర్ల వివరాలు, ఫోన్ నెంబర్లు చిరునామా పూర్తిగా నమోదు చేయాలని సూచించారు. జిల్లాలోని పట్టణాలలో మరియు గ్రామాలలో నిర్వహించే గణపతి మండప నిర్వహకులు ఈ వెబ్సైట్ నందు వివరాలను పొందుపరచాలని సూచించారు. ఆన్లైన్ ద్వారా వివరాలు కాని సందర్భంలో దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణకు ఉత్సవ కమిటీ సభ్యులు మట్టి వినాయక ప్రతిష్టాపనకు ప్రాధాన్యత కేటాయించాలని తెలిపారు. ఎలాంటి అత్యవసర సమయంలోనైనా జిల్లా పోలీస్ యంత్రాంగం 24 గంటలు అందుబాటులో అప్రమత్తంగా ఉంని వెంటనే డయల్ 100 కు సంప్రదించాలని తెలియజేశారు.

# నూతన గృహప్రవేశానికి హాజరైన చెరుకు శ్రీనివాస్ రెడ్డి

చేగుంట ఆగస్టు 17 మెదక్ టుడే న్యూస్



చేగుంట మండలం పులిమామిడి గ్రామానికి చెందిన కుమార్ (లడ్డు) నూతన గృహప్రవేశానికి హాజరైన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డికార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐలాపురం కనకయ్య యాదవ్, చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షులు నర్సింలు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సోలిపేట ప్రసాద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

RNI NO : TELTEL/2023/88524
మెదక్ టుడే
MEDAK TODAY
తెలుగు దిన పత్రిక...
సోమవారం, ఆగస్టు 18 2025

## భారతీయ జనతా పార్టీ హవేలీ ఘణపూర్ మండల శాఖా ఆధ్వర్యంలో హవేలి ఘనపూర్ మండలంలో విస్తృతపర్యటన



మెదక్.. హవేలి ఘనపూర్ మండలం ఆగస్టు 17 మెదక్



**టుడే న్యూస్ ప్రతినిధి** హవేలి ఘనపూర్ మండలంలోనిదూప్ సింగ్ తండాను మరియు కాప్రాయపల్లి గ్రామాలనుసందర్శించి, పెద్దవాగుపై (గంగమ్మ వాగు) అసంపూర్తిగా ఉన్న హైబిలెవెల్ బ్రిడ్జి ను పరిశీలించి, ఆ బ్రిడ్జ్ నిర్మాణం తొందరగా అయ్యేలా ప్రభుత్వంపై, ప్రభుత్వ యంత్రాంగంపై ఒత్తిడి చేస్తామని, అవసరమైతే గ్రామస్తుల కోసం జిల్లా కేంద్రంలో కలెక్టరేట్, మరియు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడి చేస్తామని గ్రామస్తులకు బీజేపీ పార్టీ తరపున హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షుడు అనిల్, జిల్లా మాజీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, మండల అధ్యక్షులు వదులపర్తి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి రంజిత్ రెడ్డి, జిల్లా నాయకులు శ్రీపాల్, ఎంఎల్ఎన్ రెడ్డి, వడ్ల నవీన్ చారి, మండల ప్రధాన కార్యదర్శి నాయకోటి శ్యామ్, మండల ఉపాధ్యక్షులు బిక్షపతి నాయకవాడి, మండల నాయకులు గంగారాం, మండల కార్యదర్శి సురేందర్ గౌడ్, బూత్ అధ్యక్షులు కిష్టయ్య, బీరప్ప నరేష్, దుర్గాప్రసాద్, సురేష్, అనుముల అనిల్, గ్రామస్తులు తార్యా, బాలు, దీప్లా, రవి పాల్గొన్నారు.

## వినాయక విగ్రహాల ప్రతిష్టాపనకు ప్రతి ఒక్కరూ ఆన్లైన్ ద్వారా వివరాలను నమోదు చేసుకోవాలి - జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు

**వెబ్సైట్ నందు పూర్తి వివరాలను నమోదు చేయాలి.**

**మండపం వద్ద వాలంటీర్లు కమిటీ సభ్యులు 24 గంటలు ఉండే విధంగా చూసుకోవాలి.**

**గణపతి నవరాత్రి ఉత్సవాలకు అధిక శబ్దం చేసే డీజేలకు అనుమతి లేదు.**

**రానున్న వినాయక చవితికి మొదలే వివరాల నమోదు ప్రక్రియ పూర్తి అయ్యేలా చూడాలి.**



**మెదక్ ఆగస్టు 17 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**
మెదక్ జిల్లా నందు రానున్న గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి జిల్లా పోలీసు యంత్రాంగం పూర్తి సంసిద్ధమై ఉందని జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ, జిల్లావ్యాప్తంగా గణపతి నవరాత్రులు నిర్వహిస్తున్న గణేష్ మండప నిర్వాహకులు, సభ్యులు, కమిటీ సభ్యులు, పోలీస్ శాఖ వారు రూపొందించిన గణేష్ మండప నిర్వహణకు సంబంధించిన ఆన్లైన్ వెబ్సైట్ లో వివరాలను నమోదు చేసుకోవాలని తెలియజేశారు. ఈ వెబ్సైట్ నందు వినాయక మండప వివరాలు, వినాయక చవితి మొదలు, నిమజ్జన తేదీ, సమయం, ప్రయాణించే దారి, మండప ప్రదేశం, ప్రదేశం ఓనర్ వివరాలు, గణపతి విగ్రహ ఎత్తు, మండపం యొక్క ఎత్తు, సంబంధిత పోలీస్ స్టేషన్, నిమర్జనం ప్రదేశం, మండపము కు సంబంధించిన సమాచారం, గణపతి తీసుకువెళ్లే వాహన వివరాలు డ్రైవర్ మరియు యజమాని వివరాలు పొందుపరచాలని సూచించారు. అదేవిధంగా మండప నిర్వహకులు, గణపతి కమిటీ సభ్యులు, వాలంటీర్ల వివరాలు, ఫోన్ నెంబర్లు చిరునామా పూర్తిగా నమోదు చేయాలని సూచించారు. జిల్లాలోని పట్టణాలలో మరియు గ్రామాలలో నిర్వహించే గణపతి మండప నిర్వహకులు ఈ వెబ్సైట్ నందు వివరాలను పొందుపరచాలని సూచించారు. ఆన్లైన్ ద్వారా వివరాలు కాని సందర్భంలో దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణకు ఉత్సవ కమిటీ సభ్యులు మట్టి వినాయక ప్రతిష్టాపనకు ప్రాధాన్యత కేటాయించాలని తెలిపారు. ఎలాంటి అత్యవసర సమయంలోనైనా జిల్లా పోలీస్ యంత్రాంగం 24 గంటలు అందుబాటులో అప్రమత్తంగా ఉంటుందని వెంటనే డయల్ 100 కు సంప్రదించాలని తెలియజేశారు.

## ఫ్లడ్ కంట్రోల్ రూమ్ ద్వారా ప్రజలకు సహాయక చర్యలు కలెక్టర్ రాహుల్ రాజ్





**మెదక్ ఆగస్టు 17 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** వర్షాలు వరదలు సహాయక చర్యలు భాగంగా కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ను ఆయన ఆదివారం పరిశీలించారు.కంట్రోల్ రూమ్ ద్వారా ఫిర్యాదుల రిజిస్టర్ ను తనిఖీ చేసి సిబ్బందికి తగు సూచనలు సలహాలు అందించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సహాయం అందించడానికి, అత్యవసర పరిస్థితిని ఎదుర్కోవడానికి అధికారుల యంత్రాంగం సిద్ధంగా ఉందో లేదో తెలుసుకుంటామని .వరదలు వచ్చినప్పుడు లేదా వచ్చే అవకాశం ఉన్నప్పుడు చేపట్టే నియంత్రణ చర్యలకు కంట్రోల్ రూమ్ .ఉంటుందన్నారు ప్రజలకు ఏవైనా ఇబ్బందులు ఉంటే వారిని కలిసి తెలుసుకుని, తగిన సహాయం అందించడానికి సహాయపడుతుందన్నారు.

## ఎల్లాపూర్ బ్రిడ్జి పరిశీలన

**పాపన్నపేట, ఆగస్టు 17 మెదక్ టుడే న్యూస్:**
ఆదివారం కలెక్టర్ క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా పాపన్నపేట మండలం ఎల్లాపూర్ బ్రిడ్జి వరద ప్రవాహాన్ని పరిశీలించారు.సింగూర్ ప్రాజెక్ట్ ద్వారా 50 వేల క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల చేయడం జరిగిందని ప్రస్తుతం ఎలాంటి ప్రమాదం లేదని,లక్ష క్యూసెక్కుల నీరు విడుదల చేసిన పక్షంలో వరద ఉధృతి ఎక్కువ తాకిడి ఉంటుందని ఆర్ అండ్ బి అధికారులు కలెక్టర్ కు వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ వర్షాలు వరదల వలన రైతులకు గాని సామాన్య ప్రజలకు గాని ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని నీటి మట్టాన్ని అంచనా వేస్తూ దానికి అనుగుణంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించార



## సీజనల్ వ్యాధుల నివారణకు గ్రామాల్లో ఫీవర్ సర్వే : వైద్యాధికారి

**నార్నూర్ :** సీజనల్ వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు సామాజిక ఆరోగ్య ఆసుపత్రి వైద్య అధికారి జితేందర్ రెడ్డి అన్నారు. ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలంలోని నాగల్ కొండ, ముస్లిం వాడ, మల్కు గూడా, తాడిహత్నూర్, బీసీ వాడ, గుంజాల తో పాటు పలు గ్రామాల్లో ఆదివారం రాపిడ్ ఫీవర్ సర్వే నిర్వహించారు.స్థానికులకు వైద్య పరీక్షలు చేస్తూ అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, వైద్య ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. గ్రామాల్లో అపరిశుభ్రత లోపించకుండా చూడాలని స్థానికులకు సూచించారు.చిన్నపాటి జ్వరం దగ్గు జలుబు ఉన్న ఆసుపత్రికి వచ్చి వైద్య చికిత్సలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి తులసీదాస్, ఆరోగ్య పర్యవేక్షకులు చౌహాన్ చరణ్ దాస్, సత్యావ్వ, వైద్య సిబ్బంది ప్రియాంక, సింధు, విమల, మానుకు బాయ్, ఈశ్వర్, జవహర్ లాల్, ఆడే దినేష్, గోకుల్, ఆశా కార్యకర్తలు సరిత, బజ్జు బాయి, రుక్మాబాయి, సుగుణ, లక్ష్మి, శ్రీలత ఉన్నారు.

## ఆమెకు అండగా నిలబడం అన్నగా నా బాధ్యత ఎమోషనల్ అయిన కేటీఆర్

**గంభీరావుపేట :** బతికున్నంత కాలం బీఆర్ఎస్ పార్టీ కోసం కష్టపడిన ఓ ఇంటి ఆడబిడ్డ పెండ్లికి పార్టీ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరయ్యారు. గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన ధ్యానబోయిన నర్సింహులు, ఆయన కుమారుడు నరేశ్ ఇద్దరూ బీఆర్ఎస్ పార్టీ కోసం అంకితభావంతో పనిచేశారు. కానీ ఇద్దరూ కొన్నేండ్ల వ్యవధిలోనే అకాల మరణం చెందారు. ఇప్పుడు ఆ కుటుంబానికి ఆధారంగా ఉన్న ఒకే ఒక ఆడబిడ్డ పెళ్లి జరుగుతుందని ఆహ్వానం అందడంతో ఆయన వేడుకకు హాజరై ఆశీస్సులు అందించారు. ఈ మధుర క్షణాన్ని ట్విట్టర్ (ఎక్స్) ద్వారా పంచుకున్న కేటీఆర్.. 'ఈ రోజు ఒక ప్రత్యేకమైన ఆహ్వానం అందింది నాకు ఇదొక ప్రత్యేకమైన అనుభూతి' అని తెలిపారు.' ప్రతి అమ్మాయి తన వివాహానికి నాన్న ఆశీర్వాదం, అన్నయ్య అండ కావాలని కోరుకుంటుంది. కానీ నా చెల్లి తన నాన్న, అన్నయ్యను కోల్పోయిన తర్వాత ఆ లోటును తీర్చమని నన్ను పిలిచింది. ఆమె ఆహ్వానం నాకు కేవలం ఆహ్వానం కాదు అది నా మీద ఉంచిన నమ్మకం, ఒక అన్నయ్యపై ఉంచిన ఆశ.'



అని కేటీఆర్ తెలిపారు. ఆ ఆడబిడ్డ ఆహ్వానం నా మనసును కదిలించింది. ఆమె కోరికను గౌరవించడం నా బాధ్యతగా, కర్తవ్యంగా భావించానని పేర్కొన్నారు." నికార్సయిన తెలంగాణ బిడ్డలే బీఆర్ఎస్ బలం, బలగం. గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన ధ్యానబోయిన నర్సింలు జీవితకాలం బీఆర్ఎస్ పార్టీ అభ్యున్నతి కోసం కృషిచేశారు. కరోనా విపత్తు సమయంలో వారు మరణించారు. ఆ తర్వాత ఆ ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న వారి కుమారుడు ధ్యానబోయిన నరేష్ రోడ్డు ప్రమాదంలో మరణించారు. తాను చనిపోయిన తన అవయవాలు జీవన్ దాన్ కు దానం చేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. " అని కేటీఆర్ తెలిపారు. చెల్లెలు నవిత ఆనందంలో భాగస్వామి కావడం, ఆమెకు అండగా నిలవడం అన్నగా, ఆత్మీయుడిగా నా బాధ్యత అని భావించానని తెలిపారు. ప్రజలతో ఉన్న అనుబంధం రాజకీయాలకు మించినది. మనందరికీ ఒకటే కుటుంబం అని ఇలాంటి సందర్భాలు నాకు ఎప్పుడూ గుర్తు చేస్తూనే ఉంటాయని చెప్పారు. చెల్లెలు నవిత–సంజయ్ దంపతుల కొత్త జీవిత ప్రయా ణం సంతోషం, ప్రేమ, ఆశీర్వాదాలతో నిండిపోవాలని హృద యపూర్వకంగా కోరుకుంటున్నానని తెలిపారు. వారికి బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు.

## ఊట్కూర్‌లో గంజాయి స్వాధీనం. ఇద్దరు యువకుల అరెస్టు

**ఊట్కూర్ :** నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండలంలో గంజాయి విక్రయాలు చాప కింద నీరుల కొనసాగుతున్నాయి. ఈ నెల 15న ఊట్కూర్మండల కేంద్రంలోని మక్తల్ ప్రధాన రహదారి అయ్యప్ప స్వామి టెంపుల్ సమీపంలో అనుమానాస్పదంగా ఉన్న ఇద్దరు యువకులను టాస్క్ ఫోర్స్ పోలీసులుఅదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. యువకుల వద్ద నుంచి 125 గ్రాముల గంజాయిని టాస్క్ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకుని ఊట్కూర్ ఎస్సై రమేష్ కు సమాచారం అందించారు.నిందితులలో ఒకరు ఊట్కూర్ మండలం చెట్టు కింది అరవింద్ ( 22 ) , కర్ణాటక రాష్ట్రం గుర్మిట్కల్ తాలూకా కేంద్రానికి చెందిన కోరేబాన్ సంజీవ్ ( 23) గుర్తించి కేసు నమోదు చేసుకున్న పోలీసులు జిల్లా జైలుకు తరలించారు. నిషేధిత గంజాయి విక్రయాలు చేపడితే చట్టపరమైన శిక్షలు తప్పవని ఎస్సై రమేష్ హెచ్చరించారు. గ్రామాల్లో గంజాయి విక్రయాలు చేపడితే పోలీసులకు వెంటనే సమాచారం అందించాలని సూచించారు.సరిహద్దు శివారులో..తెలంగాణ సరిహద్దు శివారులోని గుడిమిట్కల్, యాద్గీర్ పట్టణాల నుంచి శివారు గ్రామాల మీదుగా ఊట్కూర్ మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాలైన పులిమామిడి, చిన్నపొర్ల, పెద్దపొర్ల, మల్లేపల్లి, ఎడవెల్లి, నిడుగుర్తి, పెద్ద జట్రం తదితర గ్రామాలకు గంజాయి సరఫరా కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు పట్టణాలకు మాత్రమే పరిమితమైన గంజాయి విక్రయాలు గ్రామీణ ప్రాంతాలకు సైతం విస్తరించడంతో గంజాయి మత్తులో యువత తూలుతున్నారు దినసరి కూలీలు, కళాశాల విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని గుట్టు చప్పుడు కాకుండా గంజాయి అమ్మకాలను చేపడుతున్నారు. విద్యార్థులు, యువత గంజాయి మత్తుకు బానిస అవుతుండడంతో తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గంజాయి సరఫరాను అరికట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## బీసీలకు అవకాశాలు ఇచ్చేందుకు ఏ పార్టీ సిద్ధంగా లేదు: తీన్మార్ మల్లన్న

**నిజామాబాద్, ఆగస్ట్ 17:** బీసీలకు రాజకీయ అవకాశాలు ఇవ్వడానికి ఏ పార్టీ సిద్ధంగా లేదని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న స్పష్టం చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో నిజామాబాద్‌లోని 8 స్థానాల్లో బీసీ అభ్యర్థులను బరిలో దింపుతామని ఆయన ప్రకటించారు. ఆదివారం నిజామాబాద్‌లో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ నుంచి నిజామాబాద్ ఎంపీగా గెలుపొందిన కల్వకుంట్ల కవిత.. ఈ జిల్లాకు ఏం చేసిందని ప్రశ్నించారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో 25 లక్షల మంది బీసీ జనాభా ఉంటే.. వారిలో ఒక్క బీసీ వర్గానికి చెందిన వారు లేరని గుర్తు చేశారు. అయితే కామారెడ్డి నియోజక వర్గ ఎమ్మెల్యేగా ఉన్న ఏకైక బీసీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ అని.. ఆ ఒక్క బీసీ సీటును సైతం వెలమ దొర కేసీఆర్ లాక్కున్నారని మండిపడ్డారు.ఉమ్మడి నిజామాబాద్‌లో ఏ రాజకీయ పార్టీ కూడా బీసీలకు అవకాశం ఇవ్వ లేదన్నారు.



బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఓడినా, గెలిచినా ఏడు సార్లు ఆయనకు అవకాశం ఇచ్చిందన్నారు. అయినా అక్కడ ఓసీ జనాభా ఎంత అంటూ ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు. బీసీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌ను ప్రతి ఎన్నికల్లో అసెంబ్లీ స్థానం మారుస్తూ ఆయనకు అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. సమగ్ర కుల గణనలో ఓసీ జనాభా 15 శాతం అని తేలిందని.. సీఎం రేవంత్ రెడ్డి ఆ 15 శాతం తీసుకొని పక్కకు జరుగు అంటూ తీన్మార్ మల్లన్న వ్యంగ్యంగా అన్నారు.తమకు 42 శాతం కాదు 60 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. అలాగే కేబినెట్‌లో బీసీలకు 9 మంత్రి స్థానాలు కేటాయించాలని రేవంత్ ప్రభుత్వానికి ఈ సందర్భంగా ఆయన సూచించారు. రాష్ట్రంలో బీసీ చర్చ జరుగుతోందన్నారు. జయశంకర్ కన్న కలలు.. బీసీల తెలంగాణ కోసం బీసీ జేఏసీ యుద్ధం చేస్తుందని తెలిపారు. బీసీ 42 శాతం రిజర్వేషన్ల విషయంలో తప్పించుకునే ప్రయత్నాన్ని చేస్తున్నాయంటూ బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న నిప్పులు చెరిగారు. నిజామాబాద్ జిల్లా అగ్రవర్ణల నుంచి విముక్తి కోసం బీసీ జేఏసీ ఉద్యమిస్తుందంటూ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న స్పష్టం చేశారు.

## హరీశ్ రావు సోయి లేకుండా మాట్లాడుతున్నారు : ఆది శ్రీనివాస్

**హైదరాబాద్:** కాళేశ్వరం ప్రాజెక్టుపైన మాజీ మంత్రి హరీశ్ రావు సోయి లేకుండా మాట్లాడుతున్నారని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విమర్శించారు. కాళేశ్వరాన్ని కూలేశ్వరం చేసింది మీరు కాదా..? అని ఆయన ప్రశ్నించారు. ఆనాడే తమ్మిడిహట్టి దగ్గర బ్యారేజ్ కట్టి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు కదా.. అని నిలదీశారు. ఆయన (ఆదివారం) మీడియాతో మాట్లాడారు.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే మేడిగడ్డ కూలిందని హరీష్ రావుకు గుర్తు లేదా అని ప్రశ్నించారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ మేడిగడ్డలో నీళ్లు నిల్వ చేయవద్దని చెప్పిందని పేర్కొన్నారు.కాళేశ్వరం కట్టింది మీ హయాంలోనే.. కూలింది కూడా మీ హయాంలోనే అని ఆది శ్రీనివాస్ ఎద్దేవా చేశారు.

## రేవంత్ సర్కార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబిత ధ్వజం

**హైదరాబాద్ :** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సర్కార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ ప్రజల సొమ్ముతో బీహార్‌లో కోట్ల రూపాయలతో కాంగ్రెస్ ప్రకటనలు ఇస్తుంది. తెలంగాణ రైతులకు, ప్రజలకు, ఉద్యోగులకు, విద్యార్థులకు సంక్షేమ పథకాలు అందించేందుకు మాతరం డబ్బులు లేవు. కానీ వేరే రాష్ట్రాల్లో కోట్ల రూపాయలతో ప్రకటనలకు సర్కార్ సొమ్ము ఖర్చు చేస్తున్నారని సబితా ఇంద్రారెడ్డి మండిపడ్డారు.నాడు పాఠశాలలు మొదలైన నాడే పాఠ్యపుస్తకాలు ఇచ్చిన ఘనత నాటి ముఖ్యమంత్రి కేసీఆర్‌ది. గత కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన ఫార్మాసిటీ ప్రాజెక్టును రద్దు చేశారని మండిపడ్డారు. దాని స్థానంలో అవాస్తవ ప్రాజెక్ట్ అయిన ఫ్యూచర్ సిటీని ప్రవేశపెట్టారని ఆయన ధ్వజమెత్తారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం, ఒక నిర్దిష్ట ప్రజా ప్రయోజనం కోసం సేకరించిన భూమిని ఇతరుల ప్రయోజనం కోసం రియల్ ఎస్టేట్



ప్రాజెక్టులకు మళ్లించడం సాధ్యం కాదని ఆయన స్పష్టం చేశారు.కాంగ్రెస్ పాలనలో పాఠశాలలు పాఠ్యపుస్తకాల జాడలేదన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పైసలు లేవు. కేజీబీవీలలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలకు నిధులు లేవు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కనీసం ఎక్స్-రే మిషన్లు రిపేర్ చేయించడానికి డబ్బులు లేవు. ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వడానికి రూపాయలు లేవు. రాష్ట్రంలోని పత్రికలకు, జర్నలిస్టుల సంక్షేమానికి నిధులు లేవు. కానీ కాంగ్రెస్ పార్టీకి అనుకూ లంగా కోట్ల రూపాయల తెలంగాణ ప్రజల సొమ్మును బీహార్ ఎన్నికల ప్రకటనల కోసం రేవంత్ సర్కార్ ఖర్చు చేస్తుందని ఎమ్మెల్యే సబిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

RNI NO : TELTEL/2023/88524
మెదక్ టుడే
MEDAK TODAY తెలుగు దిన పత్రిక...
సోమవారం, ఆగష్టు 18 2025

# ఈ బ్యాంకులో పనిచేసేది మొత్తం పిల్లలే

## - బడిలో బ్యాంకు



గుజరాత్ :అదో బ్యాంకు! అందులో విద్యార్థులే ఉద్యోగులు. వారే ఎంచక్కా బ్యాంకు కార్యకలాపాలన్నీ నిర్వహిస్తారు. ఒక్కమాటలో చెప్పాలంటే పిల్లల కోసం పిల్లలే తమ పాఠశాలలో నడుపుతున్న బ్యాంకు అది.గుజరాత్‌లోని ఖేడా జిల్లాకు చెందిన కాజీపురా ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, బడి పిల్లలకు పాఠాలతో పాటు డబ్బు పొదుపు చేయడం కూడా నేర్పిస్తున్నారు. ఇందుకోసం స్కూల్‌లోని ఒక ఖాళీ గదిని బ్యాంకుగా మార్చి, దానికి 'బ్యాంక్ ఆఫ్ కాజీపురా' అని పేరు పెట్టారు. ఆ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు నిర్దేశించిన సమయంలో ప్రతీరోజూ డబ్బులు తీసుకోవడం, జమ చేయడం, రశీదులివ్వడం చేస్తుంటారు. మేనేజర్, క్యాషియర్‌గా కూడా వారే వ్యవహరిస్తారు.గతంలో పాకెట్‌మనీతో బడి బయట ఉన్న దుకాణాల్లో విపరీతంగా చిరుతిళ్లు కొనుక్కునేవారు విద్యార్థులు. బడిలో బ్యాంకు ఏర్పాటు చేసిన తర్వాత జంక్ ఫుడ్ తినడం బాగా తగ్గించేశారట. పిల్లలు పోటీపడి మరీ ఇంట్లో ఇచ్చిన పాకెట్‌మనీలో కొంత మొత్తాన్ని ఈ బ్యాంకులో దాచుకుంటున్నారు. తమ ఖాతాల్లోని డబ్బులను వారు ఎప్పుడంటే అప్పుడు విత్‌డ్రా చేసుకోవచ్చు. కాకపోతే, ఎందుకోసం తీసుకుంటున్నారో తెలుపుతూ, ఒక చలాన్ నింపి ఇవ్వాల్సి ఉంటుంది. ఈ బ్యాంకులో మొత్తం 242 ఖాతాలున్నాయి. ఆయా పొదుపు ఖాతాలపై వార్షికంగా 8 శాతం దాకా వడ్డీ అందించడం విశేషం.

# బిహార్ ఎన్నికలు కొత్త కుట్ర: ఎంపీ రాహుల్ గాంధీ

**పాట్నా, ఆగస్ట్ 17:** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు కోసం కొత్త కుట్ర జరుగుతోందని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఆదివారం బిహార్‌లోని సాసారాంలో ఓట్ అధికార్ యాత్రను ఆయన ప్రారంభించారు. అంతకు ముందు రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. ఎన్నికల సంఘంపై ఆయన తీవ్ర ఆరోపణలు సంధించారు. బిహార్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజ్ (ఎస్ఐఆర్) ద్వారా ఓట్లను తొలగించడం, జోడించడం ద్వారా ఎన్నికల్లో ఓట్లను దొంగిలించడానికి కొత్త కుట్ర జరుగుతోందని విమర్శించారు.రాజ్యాంగాన్ని రక్షించేందుకే తాను ఈ యాత్ర చేపట్టినట్లు ఆయన వివరించారు. దేశవ్యాప్తంగా జరిగిన అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో ఇలాగే ఓట్లు చోరీకి గురయ్యాయని ఆందోళన చెందారు. బిహార్‌లో ఎస్ఐఆర్ ద్వారా ఓట్ల దొంగిలించేందుకు కుట్ర జరుగుతుందని మండిపడ్డారు. దీని ద్వారా దేశ ప్రజలకు ఎన్నికల సంఘం ఎలా ఓట్లను చోరీ చేస్తుందో అర్థమవుతుందని చెప్పారు.అయితే ఓటు చోరీపై తాను



ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించిన తర్వాత.. అఫిడవిట్ సమర్పించాలని తనను ఎన్నికల సంఘం కోరిందన్నారు. కానీ బీజేపీ నేతలు చేసిన ఆరోపణలపై మాత్రం ఎన్నికల సంఘం స్పందించ లేదన్నారు. బిహార్‌లో ఓట్లు చోరీని తాము అనుమతించబోమని ఆయన స్పష్టం చేశారు. పేదవారికి ఓటు ఒకటే అధికారమని తెలిపారు. వారి ఓటును లాక్కొనే అధికారం ఎవరికి లేదన్నారు.ఇక ప్రతి ఎన్నికల్లో బీజేపీనే ఘన విజయం సాధిస్తుందని తెలిపారు. మహారాష్ట్రతోపాటు పలు ఎన్నికల్లో ఇండియా కూటమి ఘన విజయం సాధిస్తుందని పలు ఒపినియన్ పోల్స్ స్పష్టం చేశాయని గుర్తు చేశారు. 2024, సార్వత్రిక ఎన్నికల్లోనే కాదు.. అంతకు ముందు జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో సైతం ఇండియా కూటమిదే అధికారమని తేల్చి చెప్పాయని పేర్కొన్నారు. కానీ ఆ ఎన్నికలన్నింటిలో బీజేపీ భాగస్వామ్య పక్షాలే గెలిచాయని వివరించారు.దాదాపు కోటి ఓట్లను కొత్తగా ఓటర్ల జాబితాలో చేర్చడం ద్వారా ఈ గెలుపు సాధ్యమైందని ఎంపీ రాహుల్ గాంధీ వివరించారు. అయితే బిహార్‌లో ఓటర్ల జాబితా సవరణకు వ్యతిరేకంగా ఇండియా కూటమిలోని భాగస్వామ్య పక్షాలు ఆందోళన చేస్తాయని తెలిపారు. మరికొన్ని నెలల్లో జరగనున్న బిహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయని పేర్కొన్నారు. వాటి లక్ష్యంగా ఓటు హక్కు తొలగించేందుకు ఎన్నికల సంఘం తన వంతు ప్రయత్నం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# చేసిన పనికి శిక్ష ఇదేనంటూ 65 ఏండ్ల తల్లిపై కుమారుడి లైంగికదాడి



**న్యూఢిల్లీ:** దేశరాజధాని ఢిల్లీలో దారుణం చోటుచేసుకున్నది. వివాహేతర సంబంధం ఉందనే అనుమానంతో కన్న తల్లిపై అఘాయిత్యానికి పాల్పడ్డాడో యువకుడు. గతంలో ఆమె చేసిన తప్పుకు ఇది శిక్ష అని పేర్కొంటూ ఆమెపై రెండుసార్లు లైంగికదాడి చేశాడు. సెంట్రల్ ఢిల్లీలోని హౌజ్ ఖాజీ ప్రాంతంలో బాధితురాలి కుటుంబం నివాసం ఉంటున్నది. ఆమె భర్త రిటైర్డ్ ఉద్యోగి. ఆమెకు ఇద్దరు కుమార్తెలు, 39 ఏండ్ల కొడుకు ఉన్నారు. పెద్ద కుమార్తెకు వివాహం కాగా, ఆమె అదే పరిసరాల్లో తన భర్త, అత్తమామలతో ఫాటు ఉంటోంది. అయితే జూలై 17న బాధితురాలు, ఆమె భర్త , చిన్న కుమార్తె సౌదీ అరేబియాకు వెళ్లారు. ఈ సమయంలో నిందితుడు తన తండ్రికి ఫోన్ చేసి, వారిని వెంటనే ఢిల్లీకి తిరిగి రమ్మని కోరాడు. తల్లికి విడాకులు ఇవ్వాలని, ఆమెకు కొన్నేళ్లుగా ఇతరులతో వివాహేతర సంబంధాలు ఉన్నాయని చెప్పాడు. తరువాత కూడా కుమారుడు ఇదే తరహాలో తండ్రికి ఫోన్లు చేస్తూ వచ్చాడు. ఈ నెల ఒకటిన యాత్ర ముగించుకుని వారు ఢిల్లీకి తిరిగి వచ్చారు. ఈ క్రమంలో తల్లిని ఒక గదిలోకి తీసుకెళ్లిన కుమారుడు.. ఆమెపై దాడి చేశాడు. ఆ తర్వాత లైంగిక దాడికి పాల్పడ్డాడు.కుమారుని ప్రవర్తనకు భయపడిన ఆ తల్లి పెద్ద కుమార్తె ఇంటికి వెళ్లింది. ఆగస్టు 11న తిరిగి తమ ఇంటికి వచ్చింది. ఆరోజు రాత్రి 9.30 గంటల సమయంలో, నిందితుడు తన తల్లితో ఏకాంతంగా మాట్లాడాలని చెప్పి ఓ గదిలోకి తీసుకెళ్లాడు. అనంతరం ఆమెను బంధించాడు. గతంలో ఆమె చేసిన తప్పుకు శిక్షిస్తున్నానని కుటుంబ సభ్యులతో చెప్పాడు. ఈ నెల 14న తెల్లవారుజామున 3.30 గంటల సమయంలో ఆమె ఉంటున్న గదిలోకి వెళ్లిన నిందితుడు.. ఆమెపై మరోసారి లైంగికదాడికి పాల్పడ్డాడు.

# జమ్మూకాశ్మీర్‌లో క్లౌడ్ బరస్ట్‌ల విలయం అసలెందుకిలా జరుగుతోంది

**జమ్మూకాశ్మీర్:** జమ్మూకాశ్మీర్‌లో గత కొన్ని రోజుల నుంచి క్లౌడ్ బరస్ట్‌లు వరుస విషాదాలకు దారి తీస్తున్నాయి. గత గురువారం కిస్త్వార్‌లోని చషోటి గ్రామంలో క్లౌడ్ బరస్ట్ చోటుచేసుకుంది. దీంతో 60 మంది చనిపోయారు. శనివారం కథువా జిల్లాలో క్లౌడ్ బరస్ట్ చోటుచేసుకుంది. ఈ ఘటనలో నలుగురు చనిపోయారు. ఇలా జమ్మూకాశ్మీర్‌లో విలయం సృష్టిస్తున్న క్లౌడ్ బరస్ట్ అంటే ఏమిటి? ఎందుకు వస్తాయి? ఇప్పుడు తెలుసుకుందాం.క్లౌడ్ బరస్ట్ అంటే ఏమిటి?అతి తక్కువ సమయంలో, అతి తక్కువ భౌగోళిక ప్రాంతంలో, అతి ఎక్కువ వర్షపాతం పడటాన్ని 'క్లౌడ్ బరస్ట్' అంటారు. 20 నుంచి 30 చదరపు కిలోమీటర్ల పరిధిలో గంటలకు 10 సెంటీ మీటర్ల వర్షపాతం పడితే దాన్ని క్లౌడ్ బరస్ట్ అంటారు. ఒక్కోసారి ఉరుములు, పిడుగులతో భారీ స్థాయిలో కురిసే వర్షాల కారణంగా వరదలు సైతం వస్తుంటాయి. స్వల్ప పరిధిలో రెండు గంటల వ్యవధిలో 5 సెంటీమీటర్లు లేదా అంతకంటే ఎక్కువ వర్షపాతం పడితే మినీ క్లౌడ్ బరస్ట్ అంటారు. అయితే, తక్కువ సమయంలో కురిసే అన్ని భారీ వర్షాలను క్లౌడ్ బరస్ట్‌లు



అనలేము. కొన్ని వాతావరణ పరిస్థితులు ఉంటేనే క్లౌడ్ బరస్ట్ అంటాము ఎలా ఏర్పడతాయి?రుతు పవనాలు దేశంలోకి ప్రవేశించినపుడు అరేబియా సముద్రంలోనుంచి తేమతో కూడిన గాలులు వీస్తాయి. ఇవి అధిక తేమ కలిగిన మేఘాలుగా మారతాయి. వాతావరణంలో వేడి వల్ల ఈ మేఘాలు కరుగుతూ ఉంటాయి. అలా కరిగి, కరిగి మేఘాలు బరువెక్కుతాయి. ఏదో ఒక చోట పేలిపోతాయి. అలా తక్కువ ప్రాంతంలో, తక్కువ సమయంలో భారీ వర్షం పడి వినాశనం జరుగుతుంది. అయితే, క్లౌడ్ బరస్ట్‌లు ఎప్పుడు? ఎక్కడ అవుతాయి అన్నది అంచనా వేయలేము.ఇండియాలో క్లౌడ్ బరస్ట్ విషాదాలు.. 1970లో ఉత్తరాఖండ్‌లోని అలకనందా లోయలో క్లౌడ్ బరస్ట్ కారణంగా భారీ విధ్వంసం జరిగింది. అలకనందా నదికి వరద నీరు పొటెత్తటంతో ప్రాణ, ఆస్తి నష్టం సంభవించింది. 1993లో ఉత్తరాఖండ్‌లోని పితోరాఘర్ జిల్లా, మల్ప గ్రామంలో క్లౌడ్ బరస్ట్ కారణంగా కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో కైలాష్ మానస సరోవర్ యాత్రకు వెళుతున్న భక్తులు చాలా మంది చనిపోయారు.2003 నుంచి 2004 మధ్య కాలంలో ఉత్తరాఖండ్‌లోని కులు, చమలీ ఏరియాలో మినీ క్లౌడ్ బరస్ట్ చోటుచేసుకుంది. దీంతో కొండ ప్రాంతంలో ఆస్తి నష్టం సంభవించింది.2010లో లడఖ్‌లోని లేహ్‌లో క్లౌడ్ బరస్ట్ కారణంగా పెను విషాదం చోటుచేసుకుంది. దాదాపు 200 మంది చనిపోయారు. వందల మంది గాయపడ్డారు.2022 జమ్మూకాశ్మీర్‌లో అమర్‌నాథ్ గుహ దగ్గర క్లౌడ్ బరస్ట్ చోటుచేసుకుంది. ఈ ఘటనలో పలువురు చనిపోయారు.

# ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు మద్దతు ప్రకటించిన దక్షిణ కొరియా.



**పహల్గామ్ :**ఉగ్రదాడి, ఉగ్రవాదంపై పోరాటంలో దక్షిణ కొరియా విదేశాంగ మంత్రి చో హ్యూన్ భారత్‌కు సంఘీభావం ప్రకటించారు. భారత ప్రభుత్వం, ప్రజలతో తమ దేశం నిలుస్తుందని పేర్కొన్నారు. జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చో హ్యూన్ దక్షిణ కొరియా ఉగ్రవాదాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. ఈ విషయంలో తాము చాలా కఠినంగా, దృఢంగా ఉన్నామన్నారు. ఏదైనా ఉగ్రవాద దాడిని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తామన్నారు. భారత ప్రభుత్వం, భారత ప్రజలతో ఉంటామన్నారు. పహల్గామ్ ఉగ్రవాద దాడికి భారత్ ఆపరేషన్ సిందూర్‌ను చేపట్టిన విషయం తెలిసిందే. ఏప్రిల్ 22 పహల్గామ్ దాడిలో ఉగ్రవాదులు 26 మంది దారుణంగా హతమార్చిన విషయం తెలిసిందే.మే 7న భారత్ సిందూర్‌ను ఆపరేషన్ చేపట్టగా.. వందలాది మంది ఉగ్రవాదులు హతమయ్యారు. పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్‌లోని.. ఉగ్రవాద మౌలిక సదుపాయాలపై భారతదేశం ఖచ్చితమైన దాడులు చేసింది. పాకిస్తాన్ దుస్సహాసానికి భారతదేశం దీటుగా స్పందించింది. దాడులను తిప్పికొడుతూ వైమానిక స్థావరాలపై విరుచుకుపడింది. అంతకు ముందు విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ చో హ్యూన్‌తో ద్వైపాక్షిక సమావేశం నిర్వహించారు. పహల్గామ్ ఉగ్రవాద దాడిని దక్షిణ కొరియా ఖండించినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సియోల్‌ను సందర్శించిన భారత పార్లమెంటరీ ప్రతినిధి బృందంతో చాలా మంచి సమావేశాలు జరిగాయని ఆయన గుర్తు చేసుకున్నారు. జైశంకర్ మాట్లాడుతూ 'ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిని దక్షిణ కొరియా ఖండించినందుకు నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. అలాగే మా పార్లమెంటరీ ప్రతినిధి బృందం సియోల్‌కు వెళ్ళినప్పుడు, వారు చాలా మంచి సమావేశాలు జరిగాయని నేను భావిస్తున్నాను. మీరే వారిని కలవడానికి ప్రయత్నించారు.

# బాత్రూంలో జారిపడి విద్యాశాఖ మంత్రి కన్నుమూత

**రాంచీ, ఆగస్ట్ 17:** జార?ండ్ విద్యాశాఖ మంత్రి రాందాస్ సోరెన్ (62) అనారోగ్యంతో శుక్రవారం (ఆగస్ట్ 15) మరణించారు. న్యూఢిల్లీలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆయన తుది శ్వాస విడిచారు. ఈ మేరకు ఆయన కుమారుడు సోషల్ మీడియా వేదికగా ఈ విషయాన్ని వెల్లడించారు. 'నా తండ్రి ఇప్పుడు మన మధ్య లేరని చాలా బాధతో మీ అందరికీ తెలియజేస్తున్నాను' అని ట్వీట్ చేశారు. ఆగస్ట్ 2న రాందాస్ తన నివాసంలో బాత్రూంలో జారి పడ్డారు. సోరెన్ మెదడుకు తీవ్ర గాయం కావడంతో పాటు రక్తం గడ్డకట్టినట్లు వైద్యులు తెలిపారు. దీంతో అదే రోజు అత్యవసర చికిత్స కోసం ఢిల్లీలోని అపోలో ఆసుపత్రికి హెలికాప్టర్ ద్వారా తరలించారు.అప్పటి నుంచి ఐసీయూలో చికిత్స పొందుతున్నారు. ఈ క్రమంలో ఆయన ఆరోగ్యం క్షీణించి మృత్యువాత పడ్డారు. రాందాస్ సోరెన్ మృతికి నివాళిగా జార?ండ్ ప్రభుత్వం ఒకరోజు సంతాపం దినంగా ప్రకటించింది. రోజుల వ్యవధిలోనే ఇద్దరు కీలక నేతలు మరణించడంతో జార?ండ్ రాజకీయాల్లో విషాదచాయలు అలుముకున్నాయి. సోరెన్ మృతిపట్ల పలువురు రాజకీయ నేతలు సోషల్ మీడియా వేదికగా సంతాపం తెలుపుతున్నారు. కాగా



సోరెన్ అనారోగ్యం కారణంగా వర్షాకాల సమావేశంలో విద్య, అక్షరాస్యత శాఖ బాధ్యతలను సుదివ్య కుమార్ సోనుకు అప్పగించిన సంగతి తెలిసిందే. సోరెన్‌కు ముగ్గురు కుమారులు, ఓ కుమార్తె ఉన్నారు.ఇదీ సోరెన్ రాజకీయ ప్రస్థానం..1963, జనవరి 1న తూర్పు సింగ్‌భూమ్ జిల్లాలోని ఘోరబంద గ్రామంలో జన్మించిన సోరెన్ మధ్యతరగతి రైతు కుటుంబం నుంచి వచ్చారు. ఘోరబంద పంచాయతీ గ్రామ ప్రధాన్‌గా తన రాజకీయ ప్రయాణాన్ని ప్రారంభించిన సోరెన్.. అంచెలంచెలుగా ఎదిగి హేమంత్ సోరెన్ నేతృత్వంలోని మంత్రివర్గంలో అత్యంత ప్రభావవంతమైన మంత్రులలో ఒకరిగా ఎదిగారు.1990లో ఆయన పార్టీకి జంషెడ్‌పూర్ అధ్యక్షుడయ్యారు. ఆ తర్వాత ఘట్‌శిల అసెంబ్లీ స్థానం నుంచి 2005 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు యత్నించారు. కానీ ఆ సీటు జెఎంఎం కూటమి భాగస్వామి అయిన కాంగ్రెస్‌కు దక్కింది. అయితే ఆయన స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారు. అనంతరం సోరెన్ 2009 అసెంబ్లీ ఎన్నికల్లో ఘట్శిల నుంచి పోటీ చేసి మొదటిసారి జార?ండ్ అసెంబ్లీ ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2014లో బీజేపీ అభ్యర్థి లక్ష్మణ్ తుడు చేతిలో ఆయన ఓటమి పాలయ్యారు. 2019లో తిరిగి ఆ సీటును కైవసం చేసుకున్నారు. 2024లో మాజీ ముఖ్యమంత్రి చంపాయ్ సోరెన్ కుమారుడు, బీజేపీకి చెందిన బాబులాల్ సోరెన్‌ను ఓడించి.. సోరెన్ మూడోసారి కూడా ఇదే స్థానాన్ని గెలుచుకున్నారు. హేమంత్ సోరెన్ నేతృత్వంలోని కేబినెట్లో విద్యా, రిజిస్ట్రేషన్ శాఖ మంత్రిగా ఆయన బాధ్యతలు స్వీకరించారు.

# ఆసుపత్రిలో చేరిన నవీన్ పట్నాయక్



**భువనేశ్వర్:** ఒడిశామాజీ ముఖ్యమంత్రి, బీజేడీ చీఫ్ నవీన్ పట్నాయక్ భువనేశ్వర్‌లోని ఎస్‌యూఎం అల్టిమేట్ మెడికేర్‌లో చేరారు. డీహైడ్రేషన్‌తో బాధపడుతుండటంతో ఆదివారం సాయంత్రం 5.15 గంటలకు ఆయనను ఆసుపత్రిలో చేర్చారు. చికిత్సకు సహకరిస్తున్నారని, ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో ఆయనకు చికిత్స అందిస్తున్నారునవీన్ పట్నాయక్ ఆదివారంనాడు తనకు అసౌకర్యంగా ఉందని చెప్పడంతో వైద్యుల బృందం ఆయన ఇంటికి వచ్చి వైద్య పరీక్షలు నిర్వహించింది. అనంతరం ఆయనను మెడికేర్ ఆసుపత్రిలో చేర్చారు. 78 ఏళ్ల నవీన్ పట్నాయక్ సర్వికల్ ఆర్థరైటిస్‌కు ఇటీవల ముంబైలో స్పైనల్ సర్జరీ చేయించుకున్నారు.జూలై 12న తిరిగి ఒడిశా చేరుకున్నారు. 21 రోజుల చికిత్స తర్వాత భువనేశ్వర్ చేరుకున్న ఆయనకు ఘనమైన స్వాగతం లభించింది. వందలాది మంది బీజేడీ మద్దతుదారులు జెండాలు ఊపుతూ 'జై జగన్నాథ్' అంటూ తమ నేతకు స్వాగతం పలికారు.

# గుజరాత్‌లో ఘోర రోడ్డు ప్రమాదం రెండు వాహనాలు ఢీకొని ఏడుగురు సజీవ దహనం



**గుజరాత్ :** సురేంద్రనగర్ జిల్లాలో ఆదివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో కనీసం ఏడుగురు మరణించారు. దేదాదర గ్రామం సమీపంలో స్విఫ్ట్ డిజైర్ కారు, టాటా హారియర్ ఎస్‌యూవీ ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగిందని పోలీసు అధికారులు ధ్రువీకరించారు. ఈ ప్రమాదం చాలా తీవ్రంగా ఉండడం వెంటనే వాహనాన్ని మంటలు అలుముకున్నాయి. వాహనంలోనే ప్రయాణికులంతా చిక్కుకుపోయారు. సమాచారం మేరకు మధ్యాహ్నం 3.30 గంటల సమయంలో ఘటన జరిగినట్లు సమాచారం. ప్రమాదం తీవ్రత నేపథ్యంలో డిజైర్ వాహనంలో ఉన్న ప్రయాణికులంతా మృతి చెందినట్లు సమాచారం. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. గాయపడ్డ వారిని రక్షించి అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు.స్థానికులు డిజైర్ వాహనంలో ఉన్న వారిని కాపాడేందుకు ప్రయత్నించినా మంటల్లో ఏడుగురు కాలిపోయినట్లు పోలీసులు పేర్కొన్నారు. వాధ్వన్ పోలీస్ స్టేషన్ నుంచి ఇన్‌స్పెక్టర్ పీబీ జడేజా మాట్లాడుతూ.. 'దేదాదర గ్రామం సమీపంలో మధ్యాహ్నం 3.30 గంటలకు జరిగిన సంఘటన తర్వాత కారులో ప్రయాణిస్తున్న ఏడుగురు వ్యక్తులు సజీవ దహనమయ్యారని.. ఎస్‌యూవీలో ఉన్న ముగ్గురు స్వల్ప గాయాలతో బయటపడ్డారని చెప్పారు. ఈ ఘటనతో రద్దీగా ఉండే హైవేపై భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. ప్రమాదంపై దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు. వాహనాలు వేగంగా ఉండడం వల్లే అదుపు తప్పి ఎదురెదురుగా వచ్చి ఢీకొన్నట్లుగా అనుమానిస్తున్నారు. దాంతో మంటలు చెలరేగాయని పలువురు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.

# భారత్-అమెరికా మధ్య జరగాల్సిన ఆరో విడత వాణిజ్య చర్చలు వాయిదా తప్పదా

భారత్, అమెరికా మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కోసం చాలా రోజులుగా చర్చలు జరుగుతున్నాయి. ఈ ఒప్పందం రెండు దేశాల మధ్య వాణిజ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి, ఆర్థిక సంబంధాలను మెరుగుపరచడానికి ఉద్దేశించింది. ఇప్పటికే ఐదు రౌండ్ల చర్చలు పూర్తయ్యాయి, ఆగస్టు 25 నుంచి 29 వరకు ఆరో రౌండ్ చర్చల కోసం అమెరికా బృందం భారత్‌కు రావాల్సి ఉంది. కానీ, తాజా నివేదికల ప్రకారం ఈ సందర్భన వాయిదా పడే అవకాశం ఉందట.ఎందుకు వాయిదాఓ అధికారి తన పేరు వెల్లడించకుండా ఈ సందర్భన మళ్లీ షెడ్యూల్ చేయబడే అవకాశం ఉందని మీడియాకు తెలిపారు. అంటే, ఇప్పట్లో ఈ చర్చలు జరిగేలా లేవని తెలుస్తోంది. ఈ వాయిదా వెనుక కొన్ని ఆసక్తికరమైన కారణాలు ఉన్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల భారత్‌పై 50 శాతం సుంకాలు విధిస్తామని ప్రకటించారు. ఇందులో 25 శాతం అదనపు సుంకాలు భారత్ రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తుందనే కారణంతో విధించబడ్డాయి. ఈ ప్రకటన రెండు దేశాల మధ్య చర్చలకు



కొంత ఒత్తిడిని తెచ్చినట్లు కనిపిస్తోంది.అమెరికా మాత్రం..అమెరికా భారత్‌లో డైరీ, వ్యవసాయ రంగాల్లో తమ ఉత్పత్తులకు మరింత మార్కెట్ యాక్సెస్ కావాలని కోరుతోంది. కానీ, ఈ రంగాలు భారత్‌లో చాలా సున్నితమైనవి. భారత ప్రభుత్వం మాత్రం రైతులు, పశుపోషకుల ప్రయోజనాలపై ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడబోమని స్పష్టం చేసింది. ఎందుకంటే ఈ రంగాలు చిన్న, సన్నకారు రైతుల జీవనాధారానికి ముడిపడి ఉన్నాయి. అందుకే, అమెరికా డిమాండ్లను అంగీకరించడం భారత్‌కు అంత ఈజీ కాదు.వారి లక్ష్యం ఏంటి?భారత్, అమెరికా రెండూ కలిసి 2030 నాటికి తమ ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 500 బిలియన్ డాలర్లకు చేర్చాలని ప్లాన్ చేస్తున్నాయి. ప్రస్తుతం ఈ వాణిజ్యం 191 బిలియన్ డాలర్ల వద్ద ఉంది. అంటే, దాదాపు రెట్టింపు కంటే ఎక్కువగా పెంచాలన్నమాట. ఈ లక్ష్యాన్ని సాధించడానికి ఈ ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం చాలా కీలకం. భారత్ తన రైతుల ప్రయోజనాలను కాపాడుకోవడానికి పట్టుబడుతోంది. అదే సమయంలో అమెరికా తమ వాణిజ్య లక్ష్యాలను సాధించాలని చూస్తోంది. ఈ రెండు లక్ష్యాల మధ్య బ్యాలెన్స్ కుదిరేందుకు మరింత సమయం పట్టే అవకాశం ఉంది.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI, MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail medaktoday89@gmail.com-cll, 9948265095-9494117870..Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO, TELTEL 2023 ,88524, medaktoday89@gmail.com 9948265095..